నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 26 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 26, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 12





ఖమ్మం : ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# ప్రజలే నా కుటుంబ సభ్యులు

- వారి కోసమే పనిచేస్తున్నా.. ప్రజల నుంచి నేనేమీ ఆశించలేదు..
- 'తుమ్మల' నన్ను రజాకార్‌తో పోల్చడం హాస్యాస్పదం
- పోలీసులు, అధికారులపై తుమ్మలవి అనుచిత వ్యాఖ్యలు
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- ఖమ్మం నగరంలో ఆత్మీయ సమ్మేళనం


మధ్య పేజీలో..




కొత్తగూడెంలో పోడు పట్టాలు పంపిణీ చేసిన మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, విప్ రేగా కాంతారావు, ఎంపీ నామా, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, మెచ్చా నాగేశ్వర్‌రావు, హరిప్రియ (ఫైల్)

# కొత్త చరిత



## సమసిపోయిన పోడు సమస్య

- జిల్లాలో 50,595 మందికి అందిన పోడు పట్టాలు
- 1,51,195 ఎకరాల భూమి రైతులకు పంపిణీ
- చరిత్ర సృష్టించిన తెలంగాణ ప్రభుత్వం
- గిరిజన రైతుల కన్నీళ్లు తుడిచిన సీఎం కేసీఆర్
- ఆనందంగా సాగు చేసుకుంటున్న పోడురైతులు

పోడు సమస్యకు చరమగీతం పాడి కొత్త చరిత్ర సృష్టించారు ముఖ్యమంత్రి కేసీఆర్. ఎన్నో ఏళ్లుగా సతమతమవుతున్న గిరిజన రైతుల కన్నీళ్లను తుడిచి చేతిలో పోడుపట్టాలు పెట్టడంతో వారి కండ్లల్లో ఆనందం వెల్లివెరుస్తున్నది. తరతరాలుగా నిలిచిపోయే స్థిరాస్తి ఆ కుటుంబాలకు సొంతం కావడంతో వారి సంతోషానికి అవధుల్లేకుండా పోయింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,51,195 ఎకరాలు 50,595 మందికి పంపిణీ చేశారు. వానకాలం పంటకు సంబంధించిన రైతుబంధు సొమ్ము సైతం రాష్ట్ర ప్రభుత్వం వారి ఖాతాల్లో జమ చేయడంతో గిరి'జనం' సంతోషంగా సాగు చేసుకుంటున్నారు.

*- భద్రాద్రి కొత్తగూడెం(నమస్తే తెలంగాణ)/ సారపాక/ఇల్లెందు, అక్టోబర్ 25*


-మధ్య పేజీలో..


### సీఎం కేసీఆర్‌కు అండగా ఉంటాం



పోడు భూములకు పట్టాలివ్వాలని ఏళ్ల తరబడి అడుగుతున్నా ఎవరూ పట్టించుకోలేదు. పోడు పట్టాలడిగితే దోషులను చూసినట్లు చూసేవారు. ఇక పట్టాలు వస్తాయని అనుకోలేదు. కానీ.. సీఎం కేసీఆర్ పోడు భూములకు పట్టాలిస్తానని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. నాకు నాలుగెకరాల భూమికి పట్టా వచ్చింది. మమ్ములను భూములకు యజమానులను చేశారు. సీఎం కేసీఆర్‌కు మేమంతా రుణపడి ఉంటాం. పోడు భూమి తప్ప మాకు మరే బతుకు దెరువు లేదు. ఇన్నాళ్లకు మా బాధలు తీరాయి. పట్టా వచ్చినంక రైతుబంధు కూడా పడింది. ఇప్పుడు వ్యవసాయాన్ని ధైర్యంగా చేస్తున్నం.

*- పాయం ధనలక్ష్మి, మహిళా రైతు, కొల్లాపురం, ఇల్లెందు మండలం*





# ప్రజాసేవే పరమావధి

- రూ.కోట్లతో 'మణుగూరు' అభివృద్ధి
- ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు
- మణుగూరు పట్టణంలో ఎన్నికల ప్రచారం
- ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన


వివరాలు 08లో..




మణుగూరులో మ్యానిఫెస్టో పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు

# బీఆర్‌ఎస్‌తోనే ప్రజా సంక్షేమం

- బయ్యారం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే హరిప్రియానాయక్
- పోడు పట్టాలు పంపిణీ చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- ఐదేళ్లలో రూ.1,800 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా



బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ


మధ్య పేజీలో..